


నేటిధాత్రి
TELUGU DAILY

# “రాజకీయ”! “చదరంగంలో”
# “విజేత ఎవరు”









# నల్గొండ నాదే..!
# జిల్లా ప్రజలు నావెంటే

- కాంగ్రెస్ కంచుకోటపై గులాబీ జెండా ఎగరేస్తా
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి దీమా
- కేసీఆర్ బస్సు యాత్రతో గులాబీ పార్టీకి పెరిగిన క్రేజ్
- పోరాటాల ఖిల్లాలో పెరుగుతున్న ఉద్యమ పార్టీ గ్రాఫ్
- ఆయా అసెంబ్లీ నియోజక వర్గాల్లో పుంజుకుంటున్న పార్టీ
- రాష్ట్ర ప్రభుత్వ హామీల అమలుపై క్షేత్రస్థాయిలో వ్యతిరేకత
- కంచర్ల, కుందూరు మధ్యే టఫ్ ఫైట్ అంటున్న విశ్లేషకులు
- దేశంలోనే భారీ మెజార్టీ సాధిస్తామంటున్న మంత్రి ఉత్తమ్
- నామ మాత్రంగా కూడా కనిపించని కమలం పార్టీ ప్రచారం
- బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డికి సొంత పార్టీలో అందని సహకారం

నేటిధాత్రి, స్టేట్ బ్యూరో:
నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గంలో రసవత్తర పోరు జరగబోతోంది. ఈ ఎన్నికల్లో మొదటిసారిగా మూడు ప్రధాన పార్టీల నుంచి కొత్త అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. గతంలో నల్గొండ స్థానం నుంచి కమ్యూనిస్టు, కాంగ్రెస్‌పార్టీల సీనియర్ నాయకులు, హేమాహేమీలు ఎంపీలుగా గెలిచి పార్లమెంట్ లో అడుగు పెట్టారు. వారి తర్వాత ఇప్పుడు కొత్త తరం సమరం కొనసాగబోతోంది. కాంగ్రెస్ నుంచి సీనియర్ నేత జానారెడ్డి కొడుకు రఘువీర్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి తెలంగాణ ఉద్యమనేత, సీనియర్ న్యాయవాది కంచర్ల కృష్ణారెడ్డి, బీజేపీ తరఫున హుజూర్ నగర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పోటీ పడుతున్నారు.
అయితే బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యనే ఆసక్తికర పోరు కనిపిస్తున్నది. బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తో జిల్లాలో జోరుగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ కంచుకోటపై ఈ సారి గులాబీ జెండా ఎగరేస్తానని కృష్ణారెడ్డి దీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ పోరులో కమలం పార్టీ హవా నామమాత్రంగా కూడా కనిపించడం లేదు. బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పార్టీ మారి టిక్కెట్ తెచ్చుకున్నాడు తప్ప ఆ పార్టీ స్థానిక నాయకత్వం నుంచి ఏ మాత్రం సహకారం లేదు. సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాల్లో బీజేపీ జెండాలు మచ్చుకు కూడా కనిపించడం లేదు. హుజూర్‌నగర్‌తో పాటు నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో అంతంత మాత్రంగానే ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తన వెంట వస్తారనుకున్న సైదిరెడ్డికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి చాతుర్యంతో ఒక్కరు కూడా వెళ్లలేదు.
కాగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మిర్యాలగూడ, సూర్యాపేటలో చేపట్టిన బస్సుయాత్రతో గులాబీ పార్టీకి క్రేజ్ పెరిగింది. సాగు, తాగు నీరు రాకపోవడం, విద్యుత్ కోతలు, రైతుబంధు కట్, రుణమాఫీ చేయకపోవడం తదితర కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలపై కేసీఆర్ వివరించడంతో పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పాలనే ఆలోచనలో ప్రజలు ఉన్నారు. బీఆర్ఎస్‌కు జనం మద్దతు, కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేల బలం ఉండగా ప్రచారంలో ఆ రెండు పార్టీల జెండాలే దర్శనమిస్తున్నాయి. బీజేపీ అయితే ఏకాకి అయినట్లు కనిపిస్తున్నది.

## పాత కేడర్ నుంచి సైదిరెడ్డికి లభించని సహకారం

సూర్యాపేట జిల్లా పరిధిలోని బీజేపీ పాత కేడర్ నుంచి అభ్యర్థి శానంపూడికి ఆశించిన స్థాయిలో కాదు అసలు సహకారమే లేదని చెప్పవచ్చు. జిల్లా బీజేపీలో తొంభై శాతం సైదిరెడ్డిని వ్యతిరేకిస్తున్నారు. నల్లగొండ ఎంపీ అభ్యర్థిత్వాన్ని మార్చాలని అధిష్టానం వద్ద పట్టుబట్టినట్లు ప్రచారం కూడా జరిగిన విషయం విదితమే. ఇక పార్టీ మారిన తరువాత సైదిరెడ్డి హుజూర్‌నగర్‌తోపాటు ఇతర నియోజకవర్గాల్లోని బీఆర్ఎస్‌తోపాటు ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తల కోసం రెండు మూడు వారాలపాటు ఎన్ని ఫోన్లు చేసినా ఫలితం లేకపోయింది. కొద్ది రోజులుగా కలిసి వచ్చే కొద్దిమందితో గుళ్లు, గోపురాలు తిరుగుతూ నల్లగొండ జిల్లా కేంద్రంతోపాటు ఆ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల్లో ఒకటి రెండు సార్లు సమావేశాలు, ఉన్న ఒకరిద్దరితో ఒకటి, రెండు గ్రామాల్లో పర్యటించి వెళ్తున్నారు. ఇటీవల నల్లగొండలో బీజేపీ పార్లమెంటరీ నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహిస్తే నాగార్జునసాగర్ ఇన్‌చార్జి కంకణాల నివేదితారెడ్డి మినహా మిగిలిన ఆరు నియోజకవర్గాల ఇన్‌చార్జిలు హాజరుకాలేదు. కాగా సైదిరెడ్డికి టిక్కెట్ వచ్చిన తరువాత ఇప్పటి వరకు కూడా బీజేపీ సీనియర్ నాయకులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, గొంగిడి మనోహర్‌రెడ్డి, జుట్టుకొండ సత్యనారాయణతోపాటు నల్లగొండ, సూర్యాపేట జిల్లా నాయకులు పత్తాలేరు. సంకినేని వెంకటేశ్వర్‌రావుకు అసెంబ్లీ ఎన్నికల్లో 40వేల ఓట్లు రాగా ఈ సారి ఆ ఊపే కనిపించడం లేదు. సీనియర్లు మొత్తం అసంతృప్తితో ఉండగా పార్టీ అధిష్టానం కూడా పట్టించుకున్నట్లు కనిపించడం లేదు. దాంతో అభ్యర్థి సైదిరెడ్డి ఓ పదిమందిని వెంటేసుకొని పర్యటిస్తున్నారు. తన సొంత నియోజకవర్గం అయిన హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు ఒక్కరూ కూడా ఆయన వెంట లేరు. అంతా బీఆర్ఎస్‌లోనే ఉన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేకతే బీఆర్ఎస్ అస్త్రం..

అసెంబ్లీ ఎన్నికలు జరిగిన వంద రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని బీఆర్ఎస్ ప్రచారం చేస్తూ ఓట్లు కొల్లగొట్టాలని ప్లాన్?చేస్తోంది. ముఖ్యంగా కృష్ణాజలాలను కేఆర్ఎంబీకి అప్పగించారని, తాగు, సాగునీటి విడుదల విషయంలో మంత్రులు కనీసం నాగార్జునసాగర్ ప్రాజెక్టు వైపు వెళ్లలేదని, కరువు పరిస్థితులకు ఈ ప్రభుత్వమే కారణమని చెప్తూ ప్రజల్లోకి




వెళ్తోంది. అయితే, నల్గొండలో ఇప్పటివరకు బీఆర్ఎస్ ఖాతా తెరవలేదు. ఈ సారి గెలిచి తీరాలని చెమటోడుస్తోంది. అందులో భాగంగానే కేసీఆర్ మూడు సార్లు నల్గొండ, భువనగిరిలో కరువు యాత్ర, కేఆర్ఎంబీ, రోడ్డు షోలు నిర్వహించారు.

## భారీ మెజారిటీ ఖాయమంటున్న ‘కెప్టెన్’

నల్గొండ కాంగ్రెస్ ఎంపీ ఎన్నికల ఇన్ చార్జి అయిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీ పైనే ఫోకస్ పెట్టారు. దేశంలోనే పార్టీ సభ్యత్వంలో నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గం ఫస్ట్? ప్లేస్ లో నిలిచింది. అదే ఊపుతో ఎంపీ ఎన్నికల్లోనూ పార్టీకి ఘన విజయం సాధించిపెట్టడానికి స్థానిక లీడర్లు కష్టపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట మినహా, మిగిలిన ఆరు స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంతో గెలుపు పెద్ద కష్టం కాదని, భారీ మెజార్టీపైనే దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో కనీసం 25వేలకు మించి మెజార్టీ సాధించాలని టార్గెట్ గా పెట్టుకున్నారు. కోదాడ, హుజూర్?నగర్ నియోజకవర్గాల్లోనే 70వేలకు పైగా మెజార్టీ వస్తుందని అంచనా వేస్తున్నారు.

## మోదీ చరిష్మా, రామ మందిరంపైనే బీజేపీ ఆశలు..

గత అసెంబ్లీ ఎన్నికల్లో కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోని బీజేపీ ఈసారి రామమందిరం, మోదీ ఛరిష్మాపైనే ఆశలు పెట్టుకుంది. బీఆర్ఎస్ బలహీనపడడంతో ఆ ఓట్లు తమకు వస్తాయని భావిస్తోంది. అయితే, పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డితో కలిసి పని చేయడానికి జిల్లా సీనియర్లు ఇష్టపడడం లేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు హుజూర్ నగర్ లో బీజేపీ లీడర్లపై అక్రమ కేసులు పెట్టించారని, అప్పటి స్టేట్ చీఫ్ బండి సంజయ్ పైనా దాడులకు పాల్పడ్డారని గుర్రుగా ఉన్నారు. దీంతో నియోజకవర్గాల్లో సైదిరెడ్డి ఒంటరిగానే పర్యటించాల్సి వస్తున్నది.





20 YEARS ANNIVERSARY


నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY








ఆదివారం 5-05-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 31 రూ॥ 6.00








చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


# "ఖమ్మం"లో... "కారు గల్లంతే"!



## ఎగిరేది మూడు రంగుల జెండానే

## ఖమ్మంలో మంత్రి పొంగులేటి హవా



## గెలిచేది "రామ సహాయం రఘురాంరెడ్డే"!





- ఖమ్మంలో కాంగ్రెస్‌కు ఎదురులేదు! తిరుగులేదు!!
- బీఆర్ఎస్ ఆశలు ఆవిరే!
- అసెంబ్లీ ఫలితాలు ఎంపి.ఎన్నికలలో పునరావృతమే!
- ఇప్పట్లో కారుకు కష్టకాలమే!
- "నామా"ను నమ్మినందుకు కారు కు నామాలే!
- "నామా" వల్ల బీఆర్ఎస్ పరువు గోదారి పాలే!
- ఖమ్మంలో కారుకు చోటులేనట్లే!
- కాంగ్రెస్ జోరు తట్టుకోవడం కారుకు కష్టమే!
- పొంగులేటి ముందు నామాకు మిగిలేవి నామాలే!
- కేసీఆర్ రోడ్ షో కష్టం వృధాయే!
- పరుగు పందెంలో "నామా" వెనుకడుగే!
- పొంగులేటిని చూసి "నామా" భయపడుతున్నారా!
- గెలవని రాజకీయం కోసం ఆరాటం అవసరమా? అని "నామా" అనుకుంటున్నారా!
- కేసీఆర్ రోడ్ షో ఊపు తెచ్చినా "నామా" నిస్తేజంలోనే వున్నారా?
- "నామా" వ్యవహారం బీఆర్ఎస్‌కు గండమేనా!





10 లో

నిష్పక్షపాత వార్తల నిజరూపం
వసంతాల అక్షరోద్యమం
నేటిధాత్రి®
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

ఆదివారం 5-05-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 31 రూ॥ 6.00

# రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర



- ఇది నిజం కాదని బీజేపీ నేతలు చెప్పడం లేదు
- ఆర్ఎస్ఎస్ విధానాలు అమలు చేసే యత్నం
- రుణమాఫీ చేసి తీరుతాం..హరీష్ రెడీగా ఉండు
- కరెంట్ కోతలపై కెసిఆర్ విమర్శలు అర్ధరహితం
- 7లక్షలకోట్లు అప్పు చేసి పెట్టిన ఘనుడు కేసీఆర్
- భద్రాద్రి కొత్తగూడెం సభలో సీఎం రేవంత్ వెల్లడి

**కొత్తగూడెం, నేటిధాత్రి :**
రిజర్వేసన్ల రద్దు చేస్తారని తాము చెబుతుంటే తెలంగాణ బిజెపి నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండాలో రాజ్యాంగం రద్దు, రిజర్వేషన్ల రద్దు ప్రధానాంశంగా ఉందన్నారు. ఈ రెండు వద్దనుకుంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగూడెం జనజాతర సభలో రేవంత్ మాట్లాడుతూ.. ఆగస్ట్ 15 నాటికి రైతుల రెండు లక్షల రుణమాఫీ చేసి, చూపుతామని, హరీష్ రావు రాజీనామాకు సిద్దంగా ఉండాలని మరోమారు సవాల్ చేశారు. అలాగే కెసిఆర్ కరెంట్ కోతలపై చేస్తున్న విషప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలోని ఏ సంకీర్ణంలో చేరతారో కేసీఆర్ చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్.. భాజపాలో చేరతారని మేం మొదటి నుంచి చెబుతున్నాం. కేంద్రంలో భాజపా చేసిన అన్ని చట్టాలకు భారాస మద్దతిచ్చింది. కాంగ్రెస్‌ను అడ్డుకునేందు కు ఆ రెండు పార్టీలు కలిసి కుట్రలు చేస్తున్నాయి. గుజరాత్‌ను ఓడిద్దాం..

6లో

# మతం పేరుతో రాజకీయం చేసేవాళ్లను నమ్మొద్దు



- చాయ్ తాగి, రైతులతో ముచ్చటించి..
- సిరిసిల్ల రైతుబజార్‌లో కేటీఆర్ ప్రచారం..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**సిరిసిల్ల, నేటిధాత్రి :**
బీఆర్ఎస్ ప్రభుత్వంలో నేత కార్మికులకు ఉపాధి ఉండేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇప్పుడు నేతన్నలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ వల్ల తెలంగాణకు ఒక్క రూపాయి కూడా లాభం జరుగలేదని విమర్శించారు. పార్టీ నేతలు తుల ఉమ, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ కలిసి సిరిసిల్ల పట్టణంలో కేటీఆర్ ఎన్నికల ప్రచారం చేశారు. కరీంనగర్

6లో

# రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం.. కాంగ్రెస్ ఓటమి ఖాయం



- కాంగ్రెస్ పాలనలో మార్పు కనిపిస్తోంది
- మోటర్లు కాలుతున్నాయ్..కరెంట్ రావడం లేదు
- వడ్లు కొనే దిక్కు లేదు.. ఉన్న పథకాల్లో కోతలు
- ఐదు గ్యారెంటీల పేరుతో అబద్ధాలు ప్రచారం
- రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం మొదలయ్యింది
- మళ్లీ బీఆర్ఎస్‌కు అనుకూలంగా పరిస్థితులు
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల కన్నా ఎక్కువ సీట్లు
- మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత హరీష్ రావు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
కాంగ్రెస్ చెప్పినట్టు రాష్ట్రంలో మార్పు మొదలైందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ వచ్చాక మళ్లీ తాగునీటి కొరత వచ్చిందని, ప్రజలకు నీళ్ల కష్టాలు మొదలయ్యాయని, విద్యుత్ సరఫరాలో మార్పు మొదలైందన్నారు. కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని, కాంగ్రెస్ 15 గంటల విద్యుత్ కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..బీజేపీ, కాంగ్రెస్ ఇచ్చే అబద్ధపు హామీలతో ప్రజల గుండెలు మండుతున్నాయన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో బీఆర్ఎస్‌కు అపూర్వ ప్రజాధరణ వస్తున్నది. మహిళలు, రైతులు, యువత కేసీఆర్‌కు స్వాగతం పలుకు తున్నారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం వస్తుంది. కాంగ్రెస్ బీజేపీ కంటే బీఆర్ఎస్‌కు

6లో



# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన సల్వాజీ మాధవరావు

**కరీంనగర్, నేటిధాత్రి :**
బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. పార్టీ కార్యకర్త సల్వాజీ మాధవరావును శనివారం కలిశారు. సల్వాజీ మాధవరావు 22 రోజుల పాటు కరీంనగర్ జైల్లో ఉండి ఇటీవలే విడుదలయ్యారు. ఈ సందర్భగా మాధవరావును కేసీఆర్ పిలిపించుకుని మాట్లాడారు. జగిత్యాల జిల్లా ధర్మారం మండలం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి సల్వాజీ మాధవ్ రావుపై పోలీసులు అక్రమ కేసులు బనాయించి కరీంనగర్ జైల్లో పెట్టిన సంగతి తెలిసిందే. మాధవరావు అధికార పార్టీని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు కక్షగట్టి మార్చి నెలలో తీవ్రంగా దాడి చేసి గాయపరిచారు.
పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. పైగా లేని విషయాన్ని సృష్టించి, కాంగ్రెస్ యూత్ నాయకుడిని ఎస్సీ కులం పేరిట దూషించాడని అక్రమంగా కేసు నమోదు చేయించి జైల్లో పెట్టారు.



# ప్రచార జోరు పెంచిన కాంగ్రెస్

- నేడు రాష్ట్రానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్
- ఉదయం 11గంటలకు నిర్మల్‌లో ప్రచారసభ
- సాయంత్రం అలంపూర్‌లో మరో సభలో ప్రసంగం

6లో



# కాంగ్రెస్‌కు ఓటేస్తే నన్ను చంపినట్టే..

మహాధర్నాలో మోత్కుపల్లి భావోద్వేగం

6లో

# గ్రామాల్లో బీఆర్ఎస్‌కు అపూర్వ స్పందన

- కాంగ్రెస్ వైఫల్యాలే మా విజయానికి బాటలు
- ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్, నేటిధాత్రి :**
గ్రామాల్లో బీఆర్ఎస్‌కు అపూర్వ స్పందన వస్తున్నదని బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. రైతుబంధు ఎప్పుడు ఇవ్వాలో కూడా రేవంత్ రెడ్డికి తెలియదని ఎద్దేవాచేశారు. కరెంటు సరిగా లేక రైతుల మోటార్లు కాలిపోతున్నాయని చెప్పారు. కరీంనగర్‌లో మాజీ మంత్రి గంగుల కమలాకర్, పార్టీ నాయకులతో కలిసి వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో కరెంటు ఎందుకు పోలేదు.. ఇప్పుడు ఎందుకు పోతున్నదని ప్రశ్నించారు. ఇండ్లలో మళ్లీ ఇన్వర్టర్లు కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కాంగ్రెస్ **కరీంనగర్,**

6లో

# నిప్పులు కక్కుతున్న భానుడు

మరో 4 రోజుల్లో 48 డిగ్రీలకు చేరే అవకాశం..!

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాష్ట్రంలో భానుడు నిప్పులు కక్కుతున్నాడు. భానుడి భగభగలకు, వడగాలులకు జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నేటి వరకు రాష్ట్రంలో 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కాగా, మరో 4 రోజుల్లో 48 డిగ్రీలకు చేరే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.
ఉదయం 7 గంటల నుంచే భానుడు ప్రతాపం చూపుతుండటంతో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మండుటెండలకు తోడు ఉక్కపోత కూడా ఎక్కువవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో రెడ్ అలెర్ట్, మరికొన్ని జిల్లాల్లో ఆరెంజ్ అలెర్ట్‌లు కొనసాగుతున్నాయి. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని హెచ్చరిస్తోంది.

# మంగళసూత్రం విలువ తెలుసా

ప్రధాని మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ దానం

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఆడవారు పవిత్రంగా భావించే మంగళసూత్రం విలువ ప్రధాని మోదీకి ఏమి తెలుస్తుందని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ ఎద్దేవా వేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలు మంగళసూత్రాలు అమ్ముకోవాలని ప్రధాని చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. శనివారం బంజారాహిల్స్ లోని లేక్ వ్యూ బంజారాలో నిర్వహించిన ఖైరతాబాద్ డివిజన్ కార్యకర్తల సమ్మేళనా నికి దానం నాగేందర్‌తో పాటు కార్పొరేటర్ పి.విజయారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. అబ్‌కి బార్ 400 అని ప్రధాని మోదీ పిలుపునిస్తున్నారని, ఇలా సీట్లు వస్తే చైనా, రష్యా అధ్యక్షుల

6లో

# వరంగల్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**"నేటిధాత్రి" హనుమకొండ :** కాజీపేట పట్టణ అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు గత పది ఏళ్లుగా

6లో

# ఎన్నికలు ముగిసాక మెట్రో విస్తరణపై డీపీఆర్

**హైదరాబాద్, నేటిధాత్రి :** లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మెట్రో రెండో దశ సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు ప్రారంభమైన 2017 నవంబర్ 28 నుంచి ఈనెల 2 వరకు 54 కోట్ల మంది ప్రయాణించారని, తద్వారా వివిధ వాహనాల్లో 14.05 కోట్ల లీటర్ల పెట్రోల్, డీజిల్‌ను ఆదా చేశామని చెప్పారు. గత ఫిబ్రవరి 2 వరకు 50 కోట్ల మంది ప్రయాణికుల మైలురాయి చేరిన సందర్భాన్ని పురస్కరించుకుని అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో ఉత్సవాలు నిర్వహించారు. తరచుగా మెట్రోలో ప్రయాణించే వారికి ప్రోత్సాహకాలు అందించేందుకు ఆ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన 'గ్రీన్ మైల్ రాయల్టీ క్లబ్'ను ఎన్వీఎస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రైవేట్-పబ్లిక్ భాగస్వామ్యంతో నడిచే ఏకైక మెట్రో రైలు హైదరాబాద్‌లో మాత్రమే ఉందన్నారు. హైదరాబాద్‌లో అన్ని ప్రాంతాలను కలుపుతూ మెట్రోను నడపాలని సీఎం సూచించారని, ఆ మేరకు మెట్రోను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
05-05-2024 ఆదివారం

# ఆస్తి కోసం భర్తను ఇనుప గొలుసులతో కట్టేసిన భార్య



**హైదరాబాద్, నేటిధాత్రి:**
హైదరాబాద్ శివార్లలోని ఘట్‌కేసర్‌లో దారుణం చోటు చేసుకుంది. ఆస్తి కోసం ఓ మహిళ తన భర్తను ఇనుప గొలుసుతో కట్టేసి చిత్రహింసలకు గురిచేస్తున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విషయం పోలీసులకు తెలియడంతో ఆయనకు విముక్తి లభించింది. ఘట్‌కేసర్‌లోని అంబేద్కర్ నగర్‌కు చెందిన భారతమ్మ, పత్తి నరసింహ భార్యాభర్తలు. వారికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. సెంట్రింగ్ కాంట్రాక్టర్ అయిన నరసింహ తన భార్య పేరుతో ఉన్న స్థలంలో నరసింహ ఇంటి నిర్మాణం చేపట్టారు. దీనికోసం చేసిన అప్పులు తీర్చేందుకు నరసింహ తన పేరుపై ఉన్న మరో స్థలం అమ్ముతానని భార్యకు చెప్పారు.



# రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**హైదరాబాద్, నేటిధాత్రి:**
గాంధీ భవన్ లో రాజ్యాంగం రక్షణే మా దీక్షా అంటూ దీక్షకు పూనుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం గారు ముఖ్యఅతిధిగా నేషనల్ ఎస్సీ సెల్ చైర్మన్ రాజేష్ లిలోతియా గారు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ గారు తెలంగాణ రాష్ట్ర బీసీ సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ గారు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ గారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు భారత రాజ్యాంగాన్ని మారుస్తా అంటూ వ్యాఖ్యలు చేశారు వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి వారిని మార్చేసి ప్రజలే వారిని ఇంటికి పంపించారు ఈనాడు బిజెపి పార్టీ 400 సీట్లు గెలిపిస్తే భారత రాజ్యాంగాన్ని వారి ప్రచారంలో భాగంగా చెప్పుకుంటూ వస్తున్నారు భారత రాజ్యాంగం అనేది పేద బడుగు బలహీన వర్గాలకు ఒక ఆయుధం లాంటిది వారు బతకాలంటే ఆ రాజ్యాంగం అనే ఆయుధం పేద ప్రజల చేతిలో ఉండాలి భారత రాజ్యాంగాన్ని మారిస్తే పేద బడుగు బలహీన వర్గాల వారిని ఎవరు చూసుకోవాలి పేదవాడు ఇంకా పేదవాడిగానే ఉండాలా ధనవంతుడు ఇంకా ధనవంతుడు కావాలా భారత రాజ్యాంగాన్ని మారిస్తే ఎన్ని ఘోరాలు జరుగుతాయో ఎన్ని విధ్వంసాలు సృష్టించబడతాయో మీకు తెలియదు భారత రాజ్యాంగాన్ని మార్చే హక్కు మీకు ఎవరు ఇచ్చారు భారత రాజ్యాంగాన్ని మారుస్తా అనే విషయాన్ని మీరు పదేపదే చెప్తున్నారు బిఆర్ఎస్ కు తగిన గతి మీకు పడుతుందని కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని మోడీ ఇంటి ముఖం పట్టడం సత్యమని కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త ఎస్సి, ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాలు అందరూ కలిసికట్టుగా ఈ దీక్షను విజయవంతం చేశారని భారత దేశంలో ఇక మీ ఆటలు చెల్లభవని కేసీఆర్ ఇంటికి పరిమితమైనట్టుగా బిజెపి పార్టీ నాయకులు ఇంటికి పరిమితమైతారని మీరు భారత రాజ్యాంగం జోలికి వస్తే ఒక యుద్ధమే జరుగుతుందని తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగరి ప్రీతం గారు వారు తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదని రాజ్యాంగం రక్షణే మా దీక్ష అంటూ ఆ దీక్షకు ప్రీతం గారు ప్రతి ఒక్క నాయకులను కార్యకర్తలను పిలుపునిచ్చి ఈ దీక్ష విజయవంతమై నందు కు చాలా సంతోషం అంటూ రామకృష్ణ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గజ్జెల కాంతం సతీష్ మాదిగ మానవతారోయ్ బోనాల నగేష్ జేఏసీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు వస్తేనే పథకాలు గుర్తుకొస్తాయా

- ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను వంచించిన కాంగ్రెస్
- లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టండి
- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**
ఎన్నికలు వచ్చినప్పుడే కాంగ్రెస్ పార్టీకి పథకాలు గుర్తుకొస్తాయా..పథకాల పేరుతో ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిందని, లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలని, ప్రశ్నించే గొంతుకైనా బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు ఉపాధి హామీ కూలీలను అభ్యర్థించారు. శనివారం భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి ఆదేశాల మేరకు మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు నేతృత్వంలో నాయకులు ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్ పార్టీకి పథకాలు గుర్తుకొస్తాయని, ఎన్నికల అనంతరం వాటి అమలు దాటవేస్తారని, అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంతవరకు ఎందుకు నెరవేర్చలేదో ప్రజలు ఆలోచించి, కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని, ప్రజల అవసరాలను గుర్తించి..సంక్షేమ పథకాలకు రూపకల్పన చరిత్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి అరిగోస పడుతున్నామని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆగమైపోతామన్నారు. బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ ను ఆశీర్వదించి, అండగా ఉండి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కత్తి రాజు గౌడ్, నాయకులు మ్యాదరి నరేష్, చిలువేరు సుమన్, తక్కల్లపల్లి రాజు, అన్నమనేని బాపురావు, సూరినేని భాస్కర్ రావు, వర్దేల్లి రాజేశ్వర్ రావు, కత్తి ప్రభాకర్, మ్యాదరి దానయ్య, వైనాల స్వామి, కొయ్యడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు

- ఓడేడు గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు
- కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజుకు ?400 రూపాయలకు పెంపు
- మాజీ జడ్పీటీసీ చొప్పరి సధానందం
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ



**ముత్తారం, నేటిధాత్రి:**
ముత్తారం మండలం ఓడేడు గ్రామం లో ఉపాధి హామీ కూలీలకు, ప్రజలకు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాజీ జడ్పీటీసీ చొప్పరి సధానందం మాట్లాడుతూ ఎన్నికలు కోడ్ తరువాత 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందనీ అన్నారు సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగింది కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతు ధర,ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూపాయలు 400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా 1 లక్ష రూపాయలు, ఆరోగ్య బీమా 25 లక్షలు, యువతకు 30 లక్షల ఉద్యోగాలు కలిపించడం జరుగుతుంది అని కాంగ్రెస్ నాయకులు అన్నారు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 5 న్యాయ గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ముత్తారం మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ ముత్తారం సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య ముత్తారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్ ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తీగల సత్యనారాయణ రావు కోటగిరి శ్రీనివాస్ రత్న రవీందర్ నాగరాజు దేవుని సది ఎమ్ డి రజాక్ రత్న శంకర్ జిల్లెల్ల రాకేష్ కొలిపాక రవి మంగలి రమేష్ పాల్గొన్నారు

# బీజేపీ లో చేరిన తాజా మాజీ సర్పంచ్

**ముత్తారం, నేటిధాత్రి:**
బీజేపీ మంథని పార్టీ ఆఫీస్ లో తమిళనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ సెల్వం జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి కాటారం సింగిల్ విండో చైర్మన్ చల్ల నారాయణ సమక్షంలో ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్ బీజేపీ లో చేరారు వారికీ చంద్రు పట్ల సునీల్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ కొండా పాక సత్యప్రకాష్ కన్వీనర్ మల్కామోహన్ రావ్ కో కన్వీనర్



నాంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మార్నింగ్ వాకింగులో ఎమ్మెల్యే తూడి

**వనపర్తి, నేటిదాత్రి:**
పార్లమెంట్ ఎన్నికలలో ప్రచారంలో భాగంగా డాక్టర్ మల్లు రవి ని గెలిపించాలని వనపర్తి పట్టణంలో పలు వార్డులలో శనివారం ఉదయం నుండి మార్నింగ్ వాకింగ్ లో ఎమ్మెల్యే తూ డి మేగారెడ్డి ప్రజలను కలుసుకొని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు 33వ వార్డుకు చెందిన సీనియర్



నాయకుడు కూరగాయల రవీందర్ ఉన్నారు

# వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారెపెల్లి సుధీర్ కుమార్ ను గెలిపించండి

**మొగుళ్ల పెల్లి, నేటిధాత్రి:**
జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం మోట్లపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ నరహరి పద్మ వెంకట్ రెడ్డి. ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చి గెలిపించాలని ఆయన కోరారు. ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదాని మహిళలకు 2500 రూపాయలు ఇస్తానని ఇవ్వలేదని రుణమాఫీ చేయలేదని రైతుబంధు ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారేపల్లి



సుధీర్ కుమార్ ను అత్యధిక మెజార్టీతోగెలిపించాలని ఆయన అన్నారు. ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ విష్ణు. మాజీ ఉపసర్పంచ్ ఆళ్ల గోపాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం

**వనపర్తి, నేటిదాత్రి:**
పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నుండి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. అత్యవసర సేవల సిబ్బంది, పోలింగ్ రోజున ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఐ.డి. ఒ.సి. లో ఫెసిలిటేశన్ సెంటర్ ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుం దన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుంది. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొరకు మొత్తం 8 కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిం దఈ 240 మంది ఉద్యోగులు తమ ఓటు ను పోస్టల్ బ్యాలెట్ ద్వారా



వినియోగించుకున్నార ని కలెక్టర్ తెలిపారు హెూమ్ ఓటింగ్ ద్వారా మొదటి రోజు దివ్యంగుల 40 మంది, 85 సంవత్సరాలు వయస్సు దాటిన ఓటర్లు 75 మంది వెరసి 115 మంది హెూమ్ ఓటింగ్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి పర్యవేక్షించారు.

# శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
భూపాలపల్లి మంజూరు నగర్లో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి భక్తితో వేడుకున్నారు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు నియోజకవర్గం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని దేవుడిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో పూర్ణచందర్ పొలసాని లక్ష్మీనరసింహ నూనె రాజు భూపాలపల్లి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు స్వామి వారిని దర్శిం



చుకున్నారు.

# దేశ సంపదను ఆదాని, అంబానీలకు దోచిపెడుతున్న మోడీ

- పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నాలుగు ముక్కలవుతుంది

**భద్రాచలం, నేటిధాత్రి:**
కష్టపడీ చెమట చిందించే కార్మికులకు న్యాయం చేసేందుకే శ్రామిక న్యాయాన్ని మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పొందుపరి చింది మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుకుంటూ మాజీ గ్రంథాల చైర్మన్ బోగల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భద్రాచలం నియోజకవర్గం ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భోగాల శ్రీనివాస్ రెడ్డి ప్రజలతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశ సంపదనంతా ఆదాని, అంబానీలకు దోచిపెడుతునడని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాసంక్షేమ ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తున్నామని అన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత కెసిఆర్ ,కేటీఆర్ లు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చే కాంగ్రెన్ పార్టీ ఎంతోమంది కార్మికులకు ఉపాధి కల్పించిందని, కష్టాన్ని నమ్ముకుని జీవించే శ్రామికులకు న్యాయం చేసేందుకే శ్రామిక న్యాయాన్ని



మేనిఫెస్టోలో పొందుపరిచి తగిన విధంగా న్యాయం చేయడానికి ముందుకు వచ్చిందని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆ పార్టీ నాలుగు ముక్కలవుతుందని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ ప్రజల సొమ్మును దోచుకోవడంతో కూతురు కవిత జైలుకెళ్ళిందని, వారు కూడా జైలుకెళ్లక తప్పదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తూ ముందుకు పోతుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ లకు ఒక్క సీటు కూడా రాదని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము, కాంగ్రెస్ నాయకులు అన్నేం రామిరెడ్డి, షాబీర్ భాష, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల రాణి, రూపా దేవి, కట్ట కళ్యాణి, పద్మప్రియ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర

కొత్తగూడెం, నేటిధాత్రి :
రిజర్వేసన్ల రద్దు చేస్తారని తాము చెబుతుంటే తెలంగాణ బిజెపి నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండాలో రాజ్యాంగం రద్దు, రిజర్వేషన్ల రద్దు ప్రధానాంశంగా ఉందన్నారు. ఈ రెండు వద్దనుకుంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగూడెం జనజాతర సభలో రేవంత్ మాట్లాడుతూ.. ఆగస్ట్ 15 నాటికి రైతుల రెండు లక్షల రుణమాఫీ చేసి, చూపుతామని, హరీష్ రావు రాజీనామాకు సిద్దంగా ఉండాలని మరోమారు సవాల్ చేశారు. అలాగే కెసిఆర్ కరెంట్ కోతలపై చేస్తున్న విషప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలోని ఏ సంకీర్ణంలో చేరతారో కేసీఆర్ చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్.. భాజపాలో చేరతారని మేం మొదటి నుంచి చెబుతున్నాం. కేంద్రంలో భాజపా చేసిన అన్ని చట్టా లకు భారాస మద్దతిచ్చింది. కాంగ్రెస్‌ను అడ్డుకునేందుకు ఆ రెండు పార్టీలు కలిసి కుట్రలు చేస్తున్నాయి. గుజరాత్‌ను ఓడిద్దాం.. తెలంగాణను గెలిపించుకుం దాం రండి. రైతు భరోసా ఆగిపోయిందని కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ నెల 9 లోగా ఒక్క రైతుకైనా బకాయి ఉంటే క్షమాపణ చెబుతా. పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ అమలు చేసి హరీశ్‌రావు నోరు మూయిస్తాం అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు. కేసీఆర్ వైఖరి ఖమ్మం జిల్లా ప్రజలు ముందే పసిగట్టారు. అందుకే 2014, 2019, 2023లో భారాసను దూరం పెట్టారు. ఇక్కడి ప్రజలు చైతన్యవంతులు.. ముందుచూపు ఎక్కువ. పదేళ్ల పాటు తెలంగాణకు ద్రోహం చేసింది భాజపానే. ఈ పదేళ్లలో రాష్ట్రానికి ఒక్కటైనా ఇచ్చారా? రాజ్యాంగాన్ని మారుస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి చెప్పారు. రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకునేందుకు కాంగ్రెస్‌ను గెలిపించాలా ఇచ్చారు. తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిన కాషాయ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం.

రూ.7 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని కేసీఆర్ మాకు అప్పగించారు. భట్టి విక్రమార్క గట్టి వ్యక్తి కాబట్టి నిధులు సర్దుతున్నారు. అన్ని వర్గాల ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. పదేళ్లుగా మోడీ తెలంగాణకు చేసిందేమీ లేదని..రేపు మరేదో చేస్తారన్న ఆశా లేదని ప్రధాని మోదీపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లను రద్దచేయడమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తోందని అన్నారు. అందుకే కులగణన, జనాభా లెక్కల సేకరణ గత పదేళ్లుగా చేపట్టలేదని రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండా మేరకు ముందుకు సాగుతోందని సిఎం విమర్శలు చేశారు. కిషన్ రెడ్డి మంత్రిగా ఉండి తెలంగాణకు ఏం తెచ్చారని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు, వరంగల్ రైల్వే కోచ్ ఏం చేశారని నిలదీశారు. పదేళ్లు ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి రావాలని 400 సీట్లు కావాలని అడుగుతున్నారని చెప్పారు. ఆ 400 సీట్లు రాజ్యాంగాన్ని మార్చడం కోసమే అడుగుతున్నారని ఆరోపించారు. గాంధీ కుటుంబానికి పదవులపై వ్యామోహం లేదని చెప్పారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే కానీ రిజర్వేషన్లు రద్దు కావని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచడమే కాకుండా బలహీనవర్గాల కులగణన కాంగ్రెస్ చేస్తుందని చెప్పారు. రిజర్వేషన్లే ప్రధాన అంశంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సింగరేణినీ కాపాడుతాం.. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళనివ్వం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మూసివేసిన, కాలం చెల్లిన ధర్మల్ పవర్ స్టేషన్‌లను అందుబాటు లోకి తీసుకుని వస్తామన్నారు. ఫాం హౌస్ కి వెళ్లే వచ్చిన కేసీఆర్ పదేళ్లు మొద్దు నిద్ర పోయారన్నారు. సింగరేణి నీ కాపాడుతాం..ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లనివ్వం అని రెప్ప పాటు కూడా కరెంట్ పోకుండా ఇస్తున్నామన్నారు. కొత్తగూడెం స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ తెరిపిస్తామన్నారు. రిజర్వేషన్ తొలగించడానికి బీజేపీ చేసిన ప్రయత్నం గురించే సీఎం రేవంత్ చెప్పారన్నారు. రేవంత్‌రెడ్డి పై తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కేసుల పేరుతో అప్పుడు మీరు ఢిల్లీకి పిలిపిస్తే మేము భయపడతామా? అన్నారు. తప్పుడు ఆరోపణలు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు..కార్యక్రమంలో, మంత్రులు తుమ్మల, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఎంపి అభ్యర్థులు రఘురామిరెడ్డి, నాయక్‌లు కూడా పాల్గొన్నారు.



# మతం పేరుతో రాజకీయం చేసేవాళ్లను నమ్మొద్దు

సిరిసిల్ల, నేటిధాత్రి :
బీఆర్ఎస్ ప్రభుత్వంలో నేత కార్మికులకు ఉపాధి ఉండేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇప్పుడు నేతన్నలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ వల్ల తెలంగాణకు ఒక్క రూపాయి కూడా లాభం జరుగలేదని విమర్శించారు. పార్టీ నేతలు తుల ఉమ, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ కలిసి సిరిసిల్ల పట్టణంలో కేటీఆర్ ఎన్నికల ప్రచారం చేశారు. కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. సిరిసిల్లలో బీజేపీ ఏం అభివృద్ధి చేసిందే చెప్పాలన్నారు. మతం పేరుతో రాజకీయం చేసేవాళ్లను నమ్మొద్దని, వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇంతకు ముందు బ్రిడ్జి కింద నీళ్లు ఉండే వని, కాంగ్రెస్ వచ్చింది నీళ్లు లేకుండా పోయాయని విమర్శించారు. కాళేశ్వరం, మిడ్‌మానేరు ప్రాజెక్టులను కట్టించింది కేసీఆరేనని గుర్తుచేశారు.
అంతకు ముందు పట్టనంలోని రైతుబజార్‌లో ప్రచారం నిర్వహించారు. రైతులు, వ్యాపారులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తాము కూర్చుని కూరగాయలు అమ్ముకునేలా షెడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని రైతులు కోరారని చెప్పారు. దీంతో 24 గంటల్లోపు వారికి తాత్కాలిక వసతి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే బాగుందని, కేసీఆర్ ప్రభుత్వం పోయిన తర్వాత తమ వాగుల్లో నీళ్లు పోయాయని, ఓ నెల పింఛన్ కూడా రాలేదని ఆవుదర వ్యక్తంచేశారని తెలిపారు. మళ్లీ కేసీఆర్ వస్తేనే పేదలకు బాగుంటుందని అంతా అన్నారని చెప్పారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత తమను పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారని, రుణమాఫీ జరగలేదని, రైతుబంధు ఇంకా సరిగా రాలేదన్నారని తెలిపారు. వారి స్పందన చూస్తుంటే కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్ మంచి మెజార్టీతో గెలుస్తారని నమ్మకముందని చెప్పారు.

**చాయ్ తాగి, రైతులతో ముచ్చటించి.. సిరిసిల్ల రైతుబజార్‌లో కేటీఆర్ ప్రచారం..**

పట్టణంలోని రైతుబజార్‌లో బీఆర్ఎస్‌కు ఓటేయాలని రైతులు, వ్యాపారులను కోరారు. వారి కష్టసుఖాలను అడిగితెలుసుకున్నారు. అక్కడే ఉన్న ఓ హెూటల్‌లో స్థానికులతో కలిసి చాయ్ తాగారు. అనంతరం మాట్లాడుతూ.. ఓట్లు అడిగేందుకు రైతు బజారుకు వచ్చానని చెప్పారు. ఈ సందర్భంగా తాము కూర్చుని కూరగాయలు అమ్ముకునేలా షెడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని రైతులు కోరారని చెప్పారు. దీంతో 24 గంటల్లోపు వారికి తాత్కాలిక వసతి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు.
కేసీఆర్ ఉన్నప్పుడే బాగుందని, కేసీఆర్ ప్రభుత్వం పోయిన తర్వాత తమ వాగుల్లో నీళ్లు పోయాయని, ఓ నెల పింఛన్ కూడా రాలేదని ఆవుదర వ్యక్తంచేశారని తెలిపారు. మళ్లీ కేసీఆర్ వస్తేనే పేదలకు బాగుంటుందని అంతా అన్నారని చెప్పారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత తమను పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారని, రుణమాఫీ జరగలేదని, రైతుబంధు ఇంకా సరిగా రాలేదన్నారని తెలిపారు. వారి స్పందన చూస్తుంటే కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్ మంచి మెజార్టీతో గెలుస్తారని నమ్మకముందని చెప్పారు.

# ప్రచార జోరు పెంచిన కాంగ్రెస్

హైదరాబాద్, నేటిధాత్రి :
తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు మరో వారం రోజుల సమయమే ఉంది. దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరును మరింత పెంచింది. కాంగ్రెస్ అధిష్ఠాన పెద్దలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీలు తెలంగాణకు రానున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో రెండుసార్లు రాష్ట్రంలో రాహుల్ ఎన్నికల ప్రచార నిర్వహించేలా కాంగ్రెస్ షెడ్యూల్‌ను రూపొందించింది.
ఆదివారం రాహుల్ రాష్ట్రానికి రానున్నారు. ఉదయం 11 గంటలకు నిర్మల్ బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు ఆలంపూర్ ఎర్రవల్లి చౌరస్తాలో రాహుల్ సభ ఉండనుంది. అలాగే ఎన్నికలకు నాలుగు రోజుల ముందు మరోసారి రాహుల్ తెలంగాణకు రానున్నారు.
ఈనెల 9న రాహుల్ మరోసారి తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. 9వ తేదీన సరూర్ నగర్ స్టేడియంలో కాంగ్రెస్ బహిరంగ సభలో రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగిస్తారు. మరోవైపు ప్రియాంక గాంధీ కూడా తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. అయితే ప్రియాంక ప్రచార షెడ్యూల్‌లో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. 6న సాయంత్రం ప్రియాంక గాంధీ హైదరాబాద్‌కు రానున్నారు. 7న ఉదయం 11 గంటలకు కామారెడ్డి సభలో పాల్గొంటారు. సాయంత్రం కూకట్‌పల్లిలో కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తారు. అలాగే 8న భువనగిరి లేదా వరంగల్‌లో నిర్వహించే సభలో ప్రియాంక పాల్గొని ప్రసంగిస్తారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు సికింద్రాబాద్‌లో రోడ్ షోలో ప్రియాంక గాంధీ పాల్గొననున్నారు. ఇరువురు అగ్రనేతలు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండటంతో రాష్ట్ర తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆయా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు.

# గ్రామాల్లో బీఆర్ఎస్‌కు అపూర్వ స్పందన

కరీంనగర్, నేటిధాత్రి :
గ్రామాల్లో బీఆర్ఎస్‌కు అపూర్వ స్పందన వస్తున్నదని బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన వరకు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. రైతుబంధు ఎప్పుడు ఇవ్వాలో కూడా రేవంత్ రెడ్డికి తెలియడని ఎద్దేవాచేశారు. కరెంటు సరిగా లేక రైతుల మోటార్లు కాలిపోతున్నాయని చెప్పారు. కరీంనగర్‌లో మాజీ మంత్రి గంగుల కమలాకర్, పార్టీ నాయకులతో కలిసి వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో కరెంటు ఎందుకు పోలేదు.. ఇప్పుడు ఎందుకు పోతున్నదని ప్రశ్నించారు. ఇండ్లలో మళ్లీ ఇన్వర్టర్లు కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కాంగ్రెస్‌ప్రభుత్వం విధ్వంసం చేస్తున్నదని విమర్శించారు. కరీంనగర్‌కు బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఏం చేశారో చెప్పాలన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ స్మార్ట్ సిటీ కోసం కొట్లాడానని గుర్తుచేశారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు రైల్వే లైన్‌కోసం నిధులు తీసుకొచ్చానని తెలిపారు. కేబుల్ బ్రిడ్జి నిర్మించి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దామన్నారు.కరీంనగర్‌కు ఉన్నత విద్యా సంస్థలు తేవాలనేది తన లక్ష్యమని పట్టణానికి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ తీసుకొస్తానని, సింగపూర్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంటామని చెప్పారు. ఇప్పటికే విద్యాసంస్థకు అవసరమైన 150 ఎకరాల భూమిని కూడా గుర్తించామన్నారు. ఇన్నాళ్లు ఎంపీగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్‌లోకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ ప్రజలు అభివృద్ధి కోరుకుంటారో.. విధ్వంసం కోరుకుంటారో ఒక్కసారి ఆలోచించాలన్నారు. పనిచేసే నాయకులకే ప్రజలు ఓటు వేయాలని కోరారు. అవకాశవాద రాజకీయాలు చేస్తున్న నాయకులకు ప్రజలు బుద్ధిచెప్పాలని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రాబోయే రోజుల్లో కాలమే వారికి బుద్ధి చెబుతుందన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే నన్ను చంపినట్టే..

హైదరాబాద్, నేటిధాత్రి :
పార్లమెంటు ఎన్నికల్లో తమ సామాజికవర్గానికి ఒక్క ఎంపీ టికెట్ కూడా ఇవ్వకపోవడంపై మాదిగలు మండిపడ్డారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే తనను చంపినట్టే అని సంచలన వ్యాఖ్యలు చేశారు.
ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించలేదని మోత్కుపల్లి నర్సింహులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మనల్ని ఎందుకు గుర్తించడం లేదంటూ కంటతడిపెట్టారు. అందరూ ఏకమై ఈ ఎన్నికల్లో మాదిగల బలమేంటో కాంగ్రెస్‌కు తెలిసేలా చేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి పుట్టకముందే తాను ఎమ్మెల్యేను అని.. రేవంత్ బెదిరింపులకు బెదిరేది లేదని స్పష్టం చేశారు. తమకు గౌరవం ఇవ్వకపోతే కాంగ్రెస్‌ను పాతిపెడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎస్సీల వర్గీకరణ చేయలేకపోయిందని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎంపీ సెగ్మెంట్లతో పాటు, కంటోన్మెంట్‌లో ఒక్క టికెట్ కూడా మాదిగలకు కేటాయించలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన వివేక్, కడియం కుటుంబానికి కూడా టికెట్లు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి కుమార్తె కావ్య ఎంపీ టికెట్ తెచ్చుకునేంతవరకు కూడా ఆమెకు కాంగ్రెస్ పార్టీలో కనీసం సభ్యత్వం కూడా లేదని తెలిపారు. అలాంటప్పుడు కాంగ్రెస్‌కు మాదిగలు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. మాదిగలను కాంగ్రెస్ అవమానపరిచిందని మండిపడ్డారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మాదిగలు, బీసీలు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈసీ అనుమతితోనే మహాధర్నా చేస్తున్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ దీక్షపై కూడా మందకృష్ణ మాదిగ మండిపడ్డారు. రాజ్యాంగం కోసం కాంగ్రెస్ ధర్నా చేయడం లేదని.. మాదిగల వల్ల నష్టం కాబట్టే ధర్నా చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగానికి ఎలాంటి ప్రమాదం లేదు.. మాదిగల ఓట్లతో కాంగ్రెస్‌కు మాత్రం ప్రమాదం ఉందన్నారు.
సీట్ల కేటాయింపుల్లో అన్యాయం చేస్తున్న కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయాలని పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేతకాని పిలుపునిచ్చారు. మందకృష్ణ ప్రేరణతో గ్రూప్1 ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ సమాధి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని అన్నారు.

# వరంగల్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

"నేటిధాత్రి" హనుమకొండ :
కాజీపేట పట్టణ అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు గత పది ఏళ్లుగా నిర్లక్ష్యం చేశాయని కాంగ్రెస్ ప్రభుత్వం 25 ఏళ్ల క్రితం స్థానిక నాటి ఎమ్మెల్యే పివి రంగారావు గారి హయాంలో చేసిన (జరిగిన) అభివృద్ధి మాత్రమే ఉన్నదని మళ్లీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే అభివృద్ధి జరుగుతుందని గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సుమారు నాలుగు నెలల్లోనే కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించామని పనులు కూడా జరుగుతున్న తీరు స్థానిక కాజీపేట ప్రజలు గమనిస్తున్నారని ఇచ్చిన మాటకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే కట్టుబడి ఉంటుందని గత బిఆర్ఎస్ పాలనలో కాజీపేట పట్టణ అభివృద్ధిని పట్టించుకోలేదని ఈ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య ని గెలిపిస్తే రానున్న కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు నాంది పలుకుతుందని తద్వారా రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే డివిజన్ కేంద్రం చేసుకొనుటకు పునాది వేసినట్లు అవుతుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాజీపేట ప్రజల చిరకాల వాంఛ "కాజీపేట బస్టాండ్" అతి తొందరలోనే నెరవేరుస్తానని గతంలో కాజీపేట బస్టాండ్ ఉద్యమం పేరుతో ఎమ్మెల్యేలు, మంత్రులుగా అయిన వ్యక్తులు నాడు పట్టించుకోలేదని నేను నా ఆధ్వర్యంలో అతి త్వరలో కాజీపేట బస్టాండ్ కల నెరవేరుస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాజీపేట చౌరస్తా అభివృద్ధి మరియు ఉత్తర దక్షిణాది రాష్ట్రాలకు వారధిగా ఉన్న కాజీపేట జంక్షన్ అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నానని కృత నిశ్చయంతో ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి మాట నిలబెట్టుకుంటామని లేనియెడల మళ్లీ కాజీపేట ప్రజలను ఓట్లు అడగనని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాజీపేట చౌరస్తా నుండి సోమిడి రోడ్డు పనులు ఎన్నికల నోటిఫికేషన్ ముందే ప్రారంభించామని పనులు కూడా నడుస్తున్న విషయం ప్రజలు గమనిస్తున్నారని సెంటర్ లైటింగ్ ద్వారా రోడ్డు పూర్తి చేయడం జరుగుతుందని వరంగల్ పట్టణ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ ద్వారా చేస్తున్నామని గత ప్రభుత్వం విజన్ లేకుండా మాస్టర్ ప్లాన్ అమలు చేయకుండా ఇష్టానుసారంగా వరంగల్ పట్టణాన్ని మొక్కలు చేసి వరంగల్ చరిత్రను సర్వనాశనం చేశారని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు వారి అభ్యర్థులు భూకబ్జాలకు చెరువులను, కుంటలను, నాళాలను కబ్జాలు చేసి వరంగల్ పట్టణాన్ని దోచుకున్నారని మతం పేరుతో ఒక పార్టీ ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొడుతూ మరో పార్టీ ఓట్లను దండుకున్నారని 10 సంవత్సరాలు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వారి అభివృద్ధికి మాత్రమే ఉపయోగించారని కాజీపేట పట్టణ అభివృద్ధిని విస్మరించారని ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి అన్నారు. కాజీపేటలో కార్నర్ మీటింగ్ విజయవంతం చేయాలని పట్టణ ప్రజలు అందరూ రేపు ఉదయం కాజీపేట పోలీస్ స్టేషన్ సమీపంలో సోమిడి రోడ్ ఆటో స్టాండ్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్ ఉన్నదని ఈ మీటింగ్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో స్థానిక కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలి, ఎలకంటి రాములు, మాజీ కార్పొరేటర్లు గుంటి కుమారస్వామి, సుంచు అశోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహమ్మద్ అంకుస్, టిపిసిసి మాజీ కార్యదర్శి సయ్యద్ రజాలి, డివిజన్ అధ్యక్షులు షేక్ హస్గర్, పాలడుగుల ఆంజనేయులు, పోగుల సంతోష్, గజపాక రమేష్, సీనియర్ నాయకులు మేకల ఉపేందర్, పసునూరి మనోహర్, క్రాంతి భరత్, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం..
# కాంగ్రెస్ ఓటమి ఖాయం

హైదరాబాద్, నేటిధాత్రి :
కాంగ్రెస్ చెప్పినట్టు రాష్ట్రంలో మార్పు మొదలైందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ వచ్చాక మళ్లీ తాగునీటి కొరత వచ్చిందని, ప్రజలకు నీళ్ల కష్టాలు మొదలయ్యాయని, విద్యుత్ సరఫరాలో మార్పు మొదలైందన్నారు. కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని, కాంగ్రెస్ 15 గంటల విద్యుత్ కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..బీజేపీ, కాంగ్రెస్ ఇచ్చే అబద్ధపు హామీలతో ప్రజల గుండెలు మండుతున్నాయన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో బీఆర్ఎస్‌కు అపూర్వ ప్రజాధరణ వస్తున్నది. మహిళలు, రైతులు, యువత కేసీఆర్‌కు స్వాగతం పలుకు తున్నారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం వస్తుంది. కాంగ్రెస్ బీజేపీ కంటే బీఆర్ఎస్‌కు ఎక్కువ సీట్లు వస్తాయన్నారు. కేసీఆర్ పాలనలో ఉన్నప్పుడు ఒక్క మోటర్ కూడా కాలలేదన్నారు. కాంగ్రెస్ వచ్చాక మోటర్లు కాలిపోతున్నాయని చెప్పారు. 'ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు తగ్గిపోయాయి. ప్రతిపక్షాలతో జైళ్లను నింపడంలో మార్పు మొదలైంది. కొత్త పథకాలు రాలేదు, ఉన్న పథకాల్లో కోతలు వచ్చాయి. ఆరు గ్యారంటీల్లో ఒక్కటైనా అమలయ్యిందా?. ఐదు గ్యారంటీలు అమలు చేశామని అబద్దాలు చెప్తున్నారు. మొదటి గ్యారంటీ మహాలక్ష్మి అమలు చేశారా? రెండో గ్యారంటీ రైతులకు రుణమాఫీ, బోనస్ ఇచ్చారా?, మూడో గ్యారంటీ ఇంటి స్థలం ఎవరికైనా ఇచ్చారా? నాలుగో గ్యారంటీ నిరుద్యోగ భృతి ఇవ్వలేదు? ఐదో గ్యారంటీ చేయూత ఫెయిల్. గృహజ్యోతి కూడా పాక్షికంగానే అమలుచేశారు. 90 లక్షల మంది ఉంటే 30 లక్షల మందికి గృహజ్యోతి ఇచ్చారు. రైతులకు మోసం, మహిళలకు మోసం, పేదలకు మోసం. కాంగ్రెస్ మోసం చేయని మనిషి లేడు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా కాంగ్రెస్ నిలబెట్టుకోలేదు. అన్నవస్త్రాల కోసం పోతే ఉన్న వస్త్రాలు పోయినట్టయ్యింది. బాండ్ పేపర్ బౌన్స్ చేసిన కాంగ్రెస్‌కు శిక్ష వేయాలని ప్రజలు నిర్ణయించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రామిసరీ నోట్లు.. ఇప్పుడు ప్రతి ఊరి దేవుడిపై ఓట్లు. బాండ్ పేపర్ రాసిచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారు. రైతుబంధు రాలేదంటే చెప్పుతో కొడతామని ఓ మంత్రి అన్నడు. మంత్రి తుమ్మలకే రైతుబంధు రాలేదన్నారు. రాష్ట్రం పరువు తీసేలా సీఎం రేవంత్ భాష, వ్యవహార శైలి. రేవంత్ భాషను తెలంగాణ ప్రజలు అంగీకరించడం లేదు. తెలంగాణ సాధించిన కేసీఆర్ పట్ల రేవంత్ భాషను ప్రజలు ఆమోదించడం లేదు. యువతకు, భవిష్యత్ తరానికి రేవంత్ ఏం సందేశం ఇస్తున్నారు?. కేసీఆర్ చేసినవాటికి వ్యతిరేకంగా చేయడమే రేవంత్ ఉద్దేశం. కొత్త జిల్లాలను తీసేస్తామని రేంత్ అంటున్నరు. కొత్త జిల్లాల వల్ల పరిపాలన ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. రోజూ ప్రజలను కలుస్తానని చెప్పిన సీఎం.. మొదటి రోజు తప్ప మళ్లి కనిపించలేదు. 3.50 లక్షల దరఖాస్తులు వస్తే ఎన్ని పరిష్కరించారో చెప్పలేదన్నారు. ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలపై కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతున్నది. పార్టీలు మారినవారిని రాళ్లతో కొట్టాలన్న రేవంత్ ఇప్పుడు చేస్తున్నదేంటి?. పార్టీ మారితే వెంటనే అనర్హత వేటు వేయాలని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పారు. కానీ, బీఆర్ఎస్ నుంచి చేర్చుకున్న ఎమ్మెల్యేలున్న వేదికపైనే మేనిఫెస్టో ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయి. తెలంగాణలోని ఏడు మండలాలను, సీలేరు ప్రాజెక్టుని కేంద్రం ఏపీలో కలిపింది. బీజేపీ ప్రభుత్వం బిల్లు పెడితే కాంగ్రెస్ మద్దతిచ్చింది. దానిని బీఆర్ఎస్ వ్యతిరేకించింది. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని కుట్ర చేస్తున్నారు. పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలుంటేనే ఉమ్మడి రాజధాని కుట్రను అడ్డుకుంటారు. వడ్లు కొనడం చేతగాని బీజేపీ తెలంగాణలో ఓట్లు ఎలా అడుగుతుంది?. నూకలు బుక్కమన్న ఆ పార్టీకి తెలంగాణ రైతులు ఎందుకు ఓటు వేయాలి. బీజేపీ తెలంగాణకు ఏమిచ్చిందని ఓట్లు అడుగుతున్నది. బీజేపీ పాలనలో అదానీ ప్రపంచ కుబేరుడయ్యాడు. కేసీఆర్ కంటే ధార్మికుడు, భక్తుడు బీజేపీలో ఎవరూ లేరు. గతంలో దేవాలయాల నిధులు ఇతర అవసరాలకు వాడేవారు. కానీ, దేవాలయాలకు ప్రభుత్వ నిధులు ఇచ్చింది కేసీఆర్ మాత్రమేనని అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని ముఖ్యమంత్రి చెప్పవచ్చా. ఇప్పటికే రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది. నిర్మాణరంగంపై ఆధారపడిన లక్షల మంది రోడ్డునపడ్డారు. రేవంత్ బీజేపీలో చేరుతారని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. పార్టీ మార్పు విషయమై బీజేపీ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఎందుకు ఖండించడం లేదు. మోదీ ఆశీర్వాదం కావాలని రేవంత్ రెడ్డి కోరుతున్నారు. 8 సీట్లలో బీజేపీ గెలుపునకు రేవంత్ సహకరిస్తున్నారు. ముస్లింలు, క్రైస్తవులు కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలి. బీజేపీతో కలిస్తే జోడీ.. లేకుంటే ఈడీ. అక్రమ కేసులో ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారు. ÷ఎస్లిం మైనార్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ. మైనార్టీలకు అండగా ఉంటుంది. కేంద్రంలో ఈసారి వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే. ఎక్కువమంది బీఆర్ఎస్ ఎంపీలుంటేనే తెలంగాణ కోసం కొట్లాడతారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరినవాళ్లను ప్రజలు అసహ్యించుకుంటున్నారు. తాము అత్యధిక సీట్లు గెలుస్తున్నాం.. మాకు ఆ విశ్వాసం ఉంది. మాదిగలకు ఎంపీ టికెట్ ఇవ్వకుండా కాంగ్రెస్ అన్యాయం చేసింది. ఎస్సీ వర్గీకరణపై బీజేపీ మేనిఫెస్టోలో మాట కూడా లేదు' అని హరీశ్ రావు అన్నారు.

# మంగళసూత్రం విలువ తెలుసా

మాదిరి రాబోయే 20సంవత్సరాలు తానే ప్రధాన మంత్రిగా ఉండాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. కానీ ప్రజలు ఈ విష యం పసిగట్టి బీజేపీకి కాకుండా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపిస్తున్నారన్నారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాలకు చేయూతనందించేందుకు రిజర్వేషన్‌లు ఏర్పాటు చేస్తే వాటిని ఎత్తేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న వ్యక్తి సికింద్రాబాద్ పార్లమెంట్‌కు ఏం చేయలేదని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. ఇలాంటి వారికి బుద్ధి చెప్పేందుకే సీఎం రేవంత్‌రెడ్డి తన లాంటి ప్రజా నాయకుడికి టికెట్ ఇచ్చారని దానం పేర్కొన్నారు. అన్ని వర్గాల సమస్యలు తెలిసిన తనకు ఓటు వేసి గెలిస్తే అభివృద్ధికి పునాదులు వేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ పి.విజయారెడ్డి మాట్లాడుతూ ఖైరతాబాద్ అంటే కాంగ్రెస్ కంచుకోట అని రాబోయే ఎన్నికల్లో అందరూ ఐక్యమత్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నారికెళ్ల నరేష్, దన్‌రాజ్‌రాథోడ్, వంశీ పాల్గొన్నారు.

# కల్లోల మణిపూర్

- ♦హింసాకాండ చెలరేగి ఏడాది
- ♦226 మందిని బలితీసుకొన్న మైతీ, కుకీ వర్గాల మధ్య ఘర్షణ
- ♦నేటికీ రాష్ట్రంలో అవే ఉద్రిక్తతలు
- ♦శాంతి నెలకొల్పడంలో కేంద్ర, రాష్ట్ర బీజేపీ ప్రభుత్వాలు విఫలం



**ఇంఫాల్, నేటిధాత్రి:**
మణిపూర్‌లో మైతీ, కుకీ వర్గాల మధ్య ఘర్షణతో చెలరేగిన హింసాకాండకు శుక్రవారంతో ఏడాది గడిచింది. గత ఏడాది మే 3న ప్రారంభమైన ఈ హింసతో రాష్ట్రప్రజలు రెండుగా చీలిపోయారు. ఏడాది గడిచినా, మణిపూర్‌లో పరిస్థితులు ఇంకా సద్దుమణగలేదు. నేటికీ రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకొంటున్నాయి. హింసాకాండలో ఇప్పటికి 200 మందికి పైగా మరణించగా, 1,500 మందికి పైగా గాయపడ్డారు. వేలాది ఇండ్లు ధ్వంసం కావడంతో 60 వేల మందికి పైగా ప్రజలు శరణార్థి శిబిరాల్లో, ఇతర ప్రాంతాల్లో తలదాచుకొంటున్నారు. 28 మంది ఆచూకీ లేకుండా పోయారు. రాష్ట్రంలో హింసను నియంత్రించడంలో, శాంతి పరిస్థితులను నెలకొల్పడంలో కేంద్రం, రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వాలు విఫలమయ్యాయనే విమర్శలు ఉన్నాయి.

## దేశ బోర్డర్‌లా జిల్లాల సరిహద్దులు

మైతీలకు ఎస్టీ హోదా ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ పర్వత ప్రాంత జిల్లాల్లో 2023, మే 3న కుకీలు చేపట్టిన 'ట్రైబల్ సంఘీభావ ర్యాలీ' హింసకు దారితీసిన విషయం తెలిసిందే. లోయ జిల్లాల్లో మైతీలు, పర్వత ప్రాంతాల్లో కుకీలు అధికంగా ఉంటారు. అయితే ఏడాది క్రితం వరకు ఈ కమ్యూనిటీల మధ్య స్పష్టమైన శత్రుత్వం, విభజన లేదు. అలాంటిది ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా భద్రతా బలగాల పహారా, చెక్ పాయింట్లు, బారికేడ్లు వంటివి దర్శనమిస్తున్నాయి. రెండు జిల్లాల సరిహద్దును దాటాలంటే దేశ సరిహద్దునే దాటే విధంగా తనిఖీలు ఉంటున్నాయి.
బిష్ణుపూర్, కుకీలు అధికంగా ఉండే చురాచంద్‌పూర్ జిల్లాలు, అదేవిధంగా మైతీలు అధికంగా ఉండే ఇంఫాల్ వెస్టు, కుకీల ఏరియా అయిన కాంగ్‌పోక్సి జిల్లాల మధ్య సరిహద్దుల్లో చెక్ పాయింట్లు ఉన్నాయి. చాలా మంది 'విలేజ్ వలంటీర్లు'గా సాయుధులుగా మారి, తమ గ్రామాలకు రక్షణగా ఉంటున్నారు. మైతీలు, కుకీ మధ్య రేగిన ఘర్షణ పౌర సమాజాన్నే కాదు.. పోలీసులు, ప్రభుత్వ అధికారులను కూడా రెండుగా విభజించింది. గత ఏడాది నుంచి కొనసాగుతున్న ఘర్షణల్లో 16 మంది కేంద్ర భద్రతా సిబ్బంది, రాష్ట్ర పోలీసులు విధి నిర్వహణలో మరణించారు.

**ఏడాది హింసాకాండ ఫలితమిది**
**మరణించిన వారి సంఖ్య 226 (మహిళలు-20, చిన్నారులు-8)**
**1,500 గాయపడిన వారి సంఖ్య**
**16,000 ఇతర ప్రాంతాకు వెళ్లిపోయినవారు**
**13,247 ధ్వంసమైన ఇండ్లు, ఇతర నిర్మాణాలు**
**26 ఆచూకీ లేని వారి సంఖ్య**

# బ్రెజిల్‌లో భారీ వర్షాలు.

➢కొండచరియలు విరిగిపడి 37 మంది మృతి




**డేస్క్, నేటిధాత్రి:**
రియో గ్రాండే డుసుల్: బ్రెజిల్ లో వాతావరణం భిన్నంగా ఉన్నది. దక్షిణాది రాష్ట్రం రియో గ్రాండే డుసుల్‌లో భారీ వర్షాలు కురిశాయి. దీంతో ఆ రాష్ట్రంలో మట్టిచరియలు విరిగిపడ్డాయి. ఆ ఘటన వల్ల 37 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 74 మంది ఆచూకీ లేకుండాపోయారు. ప్రస్తుతం ఆ రాష్ట్రవ్యాప్తంగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఇండ్లు, బ్రిడ్జ్‌లు కూలిన ప్రదేశాల్లో శిథిలాలను తొలగిస్తున్నారు. విచిత్ర వెదర్ వల్ల పరిస్థితులు అదుపు తప్పినట్లు ఆ రాష్ట్ర గవర్నర్ ఎడూర్డో లీట్ తెలిపారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీ ప్రకటించారు. ప్రభావత ప్రాంతాలకు సాయాన్ని అందించనున్నట్లు అధ్యక్షుడు లుజ్ ఇనాసియో లులా డ సిల్వా తెలిపారు. ఫెడరల్ దళాలు సహాయ కార్యక్రమాల్లో మునిగాయి. 12 విమానాలు, 45 వాహనాలు, 12 బోట్లను రంగంలోకి దించారు. సుమారు 700 మంది సైనికులు రెస్క్యూ, రిలీఫ్ ఆపరేషన్స్‌లో పాల్గొంటున్నారు. మట్టిచరియల వల్ల అనేక ప్రాంతాలు మట్టిదిబ్బలుగా మారాయి. చాలా ప్రదేశాల్లో వాహనాలన్నీ ఆ మట్టిలో మునిగిపోయాయి. ఇండ్లు కోల్పోయినవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఆహారం, నీరు అందిస్తున్నారు. స్థానిక గుయిబా నది ఉప్పొంగుతోంది. డేంజర్ లెవల్స్ దాటి నీరు ప్రవహిస్తోంది.

# ఏఐ నియంత్రిత యుద్ధ విమానాన్ని పరీక్షించిన అమెరికా



**డేస్క్, నేటిధాత్రి:**
కాలిఫోర్నియా: కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత ఎఫ్-16 యుద్ధ విమానాన్ని అమెరికా తన ఎడ్వర్డ్స్ ఎయిర్‌ఫోర్స్ బేస్‌లో పరీక్షించింది. ఈ యుద్ధ విమానాన్ని మానవ పైలట్ కాకుండా ఏఐ నియంత్రిస్తుంది. తాజాగా చేపట్టిన ఈ ప్రయోగంలో యుద్ధ విమానంలో అమెరికా ఎయిర్‌ఫోర్స్ కార్యదర్శి ఫ్రాంక్ కెండాల్ ప్రయాణించారు. ఎయిర్‌ఫోర్స్ శక్తిని మరింత బలోపేతం చేయాలని అమెరికా ప్రణాళికలు రచిస్తున్నది. 2028 నాటికి వెయ్యికి పైగా మానవ రహిత యుద్ధ విమానాల్లో ఏఐ టెక్నాలజీని ప్రవేశపెట్టే యోచనలో ఉన్నది.

# చైనా చాంగే-6 ప్రయోగం విజయవంతం



**డేస్క్, నేటిధాత్రి:**
బీజింగ్, మే 3: చంద్రుడి ఉపరితలం నుంచి శిలలు, మట్టి నమూనాలు సేకరించేందుకు చైనా ప్రయోగించిన చాంగే-6 మిషన్ విజయవంతమైంది. ఈ మేరకు శుక్రవారం చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ప్రకటన విడుదల చేసింది. వెన్‌ఛెంగ్ శాటిలైట్ లాంచింగ్ సెంటర్ నుంచి లాంగ్‌మార్చ్-5 రాకెట్ ద్వారా దీన్ని విజయవంతంగా ప్రయోగించినట్టు వెల్లడించింది. భూమికి ఆవల దిక్కున ఉన్న చంద్రుడి ఉపరితలం (చంద్రుడి దక్షిణ ధ్రువం)పై చాంగే-6 ల్యాండ్ అయ్యి, అక్కడ 2 మీటర్ల లోతు నుంచి 2 కిలోల నమూనాలను సేకరించి, తిరిగి భూమిపైకి రానున్నది.

# పసరు వైద్యం చేసుకున్న కోతి.. ఆకు పసరుతో గాయానికి స్వీయ చికిత్స!

♦ఇండోనేషియాలో గుర్తించిన పరిశోధకులు



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
మనుషులే కాదు అడవుల్లో జీవించే జంతువులు కూడా మొక్కలు, మూలికలతో వాటికవే వైద్యం చేసుకుంటాయట. మొదటిసారిగా ఈ విషయాన్ని ఇండోనేషియాలో పరిశోధకులు రికార్డు చేశారు. సుమత్రన్ ఒరాంగుటాన్స్ అనే జాతికి చెందిని ఒక మగ కోతి ఈ విధంగా వైద్యం చేసుకుంటున్న విషయాన్ని పరిశోధకులు గుర్తించారు. ఇండోనేషియాలోని నేషనల్ యూనివర్సిటీ, జర్మనీలోని మాక్స్ ప్లాంక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యానిమల్ బిహేవియర్ సంస్థలకు చెందిన పరిశోధకులు కొన్ని రోజులుగా ఈ తోక లేని కోతులపై అధ్యయనం చేస్తున్నారు ఔషధ గుణాలను గుర్తించిన కోతి ఒక మగ కోతికి మరో కోతితో జరిగిన కొట్లాటలో ముఖానికి గాయమైంది. దీంతో అది ఫైబ్రూరియా టింక్చర్ అనే మొక్కల ఆకులతో స్వీయవైద్యం చేసుకున్నది. ముందుగా ఈ ఆకులు నమిలి, వాటి పసరును గాయంపై రాసుకుంది. తర్వాత నమిలిన ఆకులను గాయంపై పెట్టుకుంది. అంతేకాదు, గాయం మానేందుకు ఈ కోతి సాధారణం కంటే ఎక్కువ సేపు పడుకుందని పరిశోధకులు తెలిపారు. కాగా, ఈ మొక్కలో నిజంగానే ఔషధ గుణాలు ఉంటాయని, మలేరియా, విరేచనాలు, దయాబెటిస్ చికిత్సలో ఈ మొక్కలు వాడుతారని పేర్కొన్నారు.

# స్కూల్‌కు లేట్‌గా వచ్చిందని

➢టీచర్‌పై దాడి చేసిన లేడీ ప్రిన్సిపాల్



**ఉత్తరప్రదేశ్, నేటిధాత్రి:**
ఉత్తరప్రదేశ్‌లో లేడీ ప్రిన్సిపాల్ స్కూల్లో ఫేషియల్ చేయించుకుంటున్న వీడియో ఇటీవలే వైరల్ అయిన విషయం తెలిసిందే. ఇది గమనించి వీడియో తీసిన లేడీ టీచర్ చేయి కొరికింది. ఇటుక రాయితో ఆమెను కొట్టింది. అయితే, తాజాగా ఇలాంటి ఘటనే మరొకటి వెలుగులోకి వచ్చింది. అయితే ఈసారి పాఠశాలకు ఆలస్యంగా వచ్చిందన్న కారణంతో టీచర్‌పై ప్రధానోపాధ్యాయురాలు చేయి చేసుకుంది ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఆగ్రా లోని సీగానా గ్రామంలోని ప్రీసెకండరీ స్కూల్‌లో పనిచేస్తున్న గుంజన్ చౌదరి పాఠశాలకు ఆలస్యంగా వచ్చింది. దీంతో ఆగ్రహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సదరు టీచర్‌పై దాడి చేసింది. ఆ సమయంలో టీచర్ దుస్తులు కూడా కాస్తమేర చిరిగిపోయాయి. అక్కడే ఉన్న తోటి టీచర్లు వీరిని అడ్డుకునే ప్రయత్నం చేసినా ఫలితం లేదు. ఈ గొడవలో టీచర్ గాయపడినట్లు తెలుస్తోంది. ఈ తతంగాన్నంతా అక్కడే ఉన్న కొందరు తమ కెమెరాల్లో చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు చేయగా అదికాస్తా ప్రస్తుతం వైరల్‌గా మారింది.

# ముంబై ఎయిర్‌పోర్ట్‌లో 12 కేజీల బంగారం నాలుగు ఐఫోన్లు పట్టివేత



**డేస్క్, నేటిధాత్రి:**
ఎన్నికల వేళ మహారాష్ట్ర ముంబై లోని అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టుబడింది వేర్వేరు కేసుల్లో పది కిలోలకుపైనే బంగారాన్ని, పలు విలువైన వస్తువులను ముంబై కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఛత్రపతి శివాజీ హహారాజ్ ఎయిర్‌పోర్ట్ లో మొత్తం 20 కేసుల్లో 12.74 కిలోల బంగారం పట్టుబడినట్లు కస్టమ్స్ అధికారులు తెలిపారు. బంగారంతోపాటు ఖరీదైన నాలుగు ఐఫోన్లను (15 ప్రో ఫోన్లను) కూడా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. బంగారాన్ని లోదుస్తులు, వాటర్ బాటిల్స్, శరీరంపై దొంగచాటుగా దాచి తరలిస్తున్నట్లు గుర్తించి పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన బంగారం, ఐఫోన్ల విలువ సుమారు రూ.8.37 కోట్లకుపైమాటే అని అంచనా. ఈ మేరకు కేసు నమోదు చేసిన కస్టమ్స్ అధికారులు.. ఐదుగురు ప్రయాణికుల్ని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

# వరుస బాంబు బెదిరింపులు

➢ఢిల్లీలోని పలు ప్రధాన ప్రాంతాల్లో భద్రతా మాక్ డ్రిల్స్




**డేస్క్, నేటిధాత్రి:**
దేశ రాజధాని ఢిల్లీ లో వరుస బాంబు బెదిరింపుల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్‌తో కలిసి ఢిల్లీ పోలీసులు రాజధానిలోని పలు ప్రధాన ప్రాంతాల్లో భద్రతా మాక్ డ్రిల్స్ ను నిర్వహించారు. ఢిల్లీ %-% ఎన్‌సీఆర్ ప్రాంతంలో ఈనెల 1వ తేదీన సుమారు 200 పాఠశాలలకు ఒకేసారి బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికారులు ఈ మాక్ డ్రిల్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, రాజీవ్ చౌక్ మెట్రో స్టేషన్, ఆర్కేపురంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం అర్ధరాత్రి, శనివారం తెల్లవారుజామున ఈ డ్రిల్స్‌ను నిర్వహించారు. శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో ఎయిర్‌పోర్ట్‌లో నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ కమాండోలు, ఢిల్లీ పోలీసులు డ్రిల్స్ నిర్వహించారు. ఇందులో ఎయిర్‌పోర్ట్ భద్రతను చూసే సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ కూడా చేరింది. ఇక శనివారం తెల్లవారుజామున 1 గంటకు రాజీవ్ చౌక్ మెట్రో స్టేషన్‌లో, 1:30 గంటలకు హైదరాబాద్ హౌస్, తెల్లవారుజామున 3 గంటలకు ఆర్‌కే పురంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఈ డ్రిల్స్ నిర్వహించారు. అంతకుముందు తాజ్ ప్యాలెస్ హోటల్, ద్వారకలోని యశో భూమి, కశ్మీర్ గేట్ మెట్రో స్టేషన్, సెంట్రల్ ఢిల్లీలోని న్యూ పార్లమెంట్ భవనంలో మాక్ డ్రిల్స్ నిర్వహించారు. ఉగ్రదాడి, బాంబు బెదిరింపులు వంటి సమయాల్లో ఎలా స్పందించాలన్న దానిపై అధికారులు డ్రిల్స్ చేపట్టారు. ఈ మాక్ డ్రిల్స్‌లో అగ్నిమాపక శాఖ, ఢిల్లీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (%ణణహీూ%) వంటి ఇతర ఏజెన్సీలు కూడా పాలుపంచుకున్నాయి.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అంబలి పంపిణీ




**నెన్నల్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం చిత్తాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ బత్తిని పద్మ, వెంకటేష్ గౌడ్ వారి తల్లిదండ్రులు బత్తిని రాజవ్వ,ఓదే గౌడ్ గార్ల జ్ఞాపకార్థం శనివారం రోజున అంబలి పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. విపరీతమైన ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని బయట పనులకు వచ్చే కూలీలకు, ప్రయాణాలు చేసే ప్రయాణికులకు, బాటసారులకు దాహార్తిని తీర్చడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. వేసవి తాపానికి ఎంతో ఉపశమనం కలిగించే అంబలి పంపిణీ కార్యక్రమం చేయడాన్ని గ్రామస్తులు, ప్రయాణికులు అభినందించారు.

# విషాదాంతమైన విహారయాత్ర

➢కారు ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు మృతి



**డేస్క్, నేటిధాత్రి:**
ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది ముస్సోరి డెహ్రాడూన్ మార్గ్ ఝడిపానీ రోడ్‌లోని పానీ వాలా బండ్ సమీపంలో ఓ కారు అదుపు తప్పి లోతైన లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతులు డెహ్రాడూన్ ఐఎంఎస్ కాలేజీ విద్యార్థులుగా గుర్తించారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డెహ్రాడూన్ ఐఎంఎస్ కాలేజీ లో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు నలుగురు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు విహార యాత్ర కోసం ముస్సోరి వెళ్లారు. అయితే, వీరు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి లోయలో పడిపోవడంతో ఐదుగురు విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో నాన్సీ అనే యువతి తీవ్రంగా గాయపడినట్లు ఎస్పీ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఆమెను స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం యువతి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ఆర్మీ హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం

➢పంటచేనులో అత్యవసర ల్యాండింగ్



**డేస్క్, నేటిధాత్రి:**
ఆర్మీ హెలికాప్టర్ ఏఎల్‌హెచ్ ధృవ్ లో సాంకేతిక లోపం తలెత్తింది. గాల్లో ఎగురుతున్నప్పుడు పెద్దపెద్ద శబ్దాలు రావడంతో పైలట్ అప్రమత్తమై దాన్ని పంటచేనులో దించాడు. దాంతో పెద్ద ప్రమాదం తప్పింది. మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లాలోగల ఓ గ్రామం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అనంతరం పైలట్ ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా ప్రాంతానికి చేరుకున్న ఆర్మీ టెక్నీషియన్స్ దానిలోని లోపాన్ని తాత్కాలికంగా సరిదిద్దారు. లోపాన్ని సరిచేసిన తర్వాత హెలికాప్టర్ నాసిక్ మిలిటరీ స్టేషన్‌కు బయలుదేరి వెళ్లిందని ఆర్మీ అధికారులు తెలిపారు.






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

# "ఖమ్మం"లో... "కారు గల్లంతే"!

## "నామా"ను నమ్మినందుకు కారు కు నామాలే! "నామా" వల్ల బీఆర్ఎస్ పరువు గోదారి పాలే!

## ఖమ్మంలో మంత్రి పొంగులేటిదే హవా! గెలిచేది "రామ సహాయం రఘురాంరెడ్డే"!

## పొంగులేటిని చూసి "నామా" భయపడుతున్నారా! గెలవని రాజకీయం కోసం ఆరాటం అవసరమా? అని "నామా" అనుకుంటున్నారా!

## కేసీఆర్ రోడ్ షో ఊపు తెచ్చినా "నామా" నిస్తేజంలోనే వున్నారా? "నామా" వ్యవహారం బీఆర్ఎస్‌కు గండమేనా!

- ఎగిరేది మూడు రంగుల జెండానే.
- ఖమ్మంలో మంత్రి పొంగులేటిదే హవా!
- గెలిచేది "రామ సహాయం రఘురాంరెడ్డే"!
- ఖమ్మంలో కాంగ్రెస్‌కు ఎదురులేదు! తిరుగులేదు!!
- బీఆర్ఎస్ ఆశలు ఆవిరే!
- అసెంబ్లీ ఫలితాలు ఎంపి.ఎన్నికలలో పునరావృతమే!
- ఇప్పట్లో కారుకు కష్టకాలమే!
- "నామా"ను నమ్మినందుకు కారు కు నామాలే!
- "నామా" వల్ల బీఆర్ఎస్ పరువు గోదారి పాలే!
- ఖమ్మంలో కారుకు చోటులేనట్లే!
- కాంగ్రెస్ జోరు తట్టుకోవడం కారుకు కష్టమే!
- పొంగులేటి ముందు నామాకు మిగిలేవి నామాలే!
- కేసీఆర్ రోడ్ షో కష్టం వృధాయే!
- పరుగు పందెంలో "నామా" వెనుకడుగే!

హైదరాబాద్,నేటిధాత్రి:

ఖమ్మం జిల్లా అంటేనే కాంగ్రెస్‌కు కంచుకోట. ఆది నుంచి అక్కడ పాగా వేసిన పార్టీలలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు, తర్వాత తెలుగు దేశం పార్టీలకు ఆదరణ ఎక్కువ వుంటుంది. తెలంగాణ వచ్చినా అక్కడ బిఆర్ఎస్‌కు పెద్దగా గుర్తింపు లేదు. ప్రజల ఆదరణ అంతగా ఎప్పుడూ లేదు. బిఆర్ఎస్‌ను ఖమ్మంలో విస్తరించాలని, బలపడాలని కేసిఆర్ చాలా ప్రయత్నం చేశారు. కానీ కుదరలేదు. ప్రజలు తెరాస వైపు చూడలేదు. ఖమ్మం జిల్లా ఒక రకంగా చెప్పాలంటే ఎంతో చైతన్యవంతమైన జిల్లా. ప్రజా పోరాటాల జిల్లా. సామాజిక చైతన్యం ఎక్కువగా వున్న జిల్లా. అణచివేతను ప్రశ్నించిన జిల్లా. అలాంటి జిల్లాలో తెలంగాణ ఉద్యమం ఎంత సాగినా బిఆర్ఎస్‌ను మాత్రం ప్రజలు ఏనాడు ఆదరించలేదు. అది ఆ పార్టీకి తీరని నష్టాన్నే మిగిల్చింది. పార్టీని పటిష్ఠం చేసే నాయకులను కాదని, పార్టీని భ్రష్టు పట్టించే వారిని ఏరి కోరి కేసిఆర్ అందలమెక్కించాడు. ఇప్పుడు అనుభవిస్తున్నాడు. అలాంటి నిరసనల నుంచి, తిరుగుబాటు నుంచి తనదైన శైలిలో రాజకీయం నెరిపిన నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితులలో ఖమ్మం జిల్లా రాజకీయాలను శాసిస్తున్న నాయకుడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అలాంటి నాయకుడి హవా నడుస్తున్నప్పుడు ఇతర పార్టీల నాయకుల మనుగడ ఎంతైనా ప్రశ్నార్థకమే. అందుకే ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ కాంగ్రెస్ మరింత బలపడుతోంది. బిఆర్ఎస్ రోజు రోజుకూ దిగజారుతోంది. ఎన్నికలంటే నామినేషన్ వేసిన రోజు నుంచి చివరి ఓటు ఈవిఎంలో నిక్షిప్తమయ్యే దాకా పోరాటం చేయడమే అసలైన పరీక్ష. కానీ ఈసారి పార్లమెంటు ఎన్నికలలో ప్రకార సమయంలోనే ఖమ్మంలో బిఆర్ఎస్ పార్టీ చేతులెత్తేసినట్లుంది.

### ఖమ్మం పార్లమెంటు సీటు మీద బిఆర్ఎస్‌కు ఆశలు లెనట్లే! కనిపిస్తోంది.

బిఆర్ఎస్ అభ్యర్థి బలమైన నాయకుడుగా పేరు మాత్రం వుంది. గతంలో పార్టీ పేరు చెప్పుకొని రాజకీయాలు చేసిన నామా నాగేశ్వరరావు గడ్డు రోజులను ఎదుర్కొంటున్నాడు. ఒక రకంగా చెప్పాలంటే ఆయన పోటీ చేసేందుకు విముఖత చూపించాడు. తన వల్ల కాదని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు చెప్పడం జరిగింది. అయినా ఆ పార్టీకి దిక్కు లేక, తప్పని పరిస్థితులలో నామా నాగేశ్వరరావు ను బిఆర్ఎస్ బరిలో నిలిపింది. అయినా ఆయనకు ఎలాంటి నమ్మకం లేదు. కనీసం రెండో స్థానం కూడా దక్కదని నామాకు తెలుసు. అందుకే బిఆర్ఎస్ పెద్దగా ప్రచారం కూడా చేయడం లేదు. ఏదో నామ మాత్రపు ప్రచారం మాత్రమే సాగిస్తున్నారు. తాను గెలిచే పరిస్థితులు లేనప్పుడు నాయకులను పిలిచి, కార్యకర్తలకు ఖర్చు చేయడం వృధా అనుకుంటున్నారట. ఎగిరెగిరి దుంకినా అదే కూలి...ఎగరకుండా దుంకినా అదే కూలి అన్నట్లు, ఎంత ప్రచారం చేసినా పడే ఓట్లే పడతాయి. గెలిచే అవకాశం ఎలాగూ లేదని నామా నిర్ధారించుకున్నాడట. అందుకే ప్రచారం తూతూ మంత్రంగానే సాగిస్తున్నట్లు సమాచారం.

### ఖమ్మంలో ఎటు చూసినా కాంగ్రెస్ ప్రచరమే కనిపిస్తోంది. కాంగ్రెస్ గెలుపు గురించే చర్చ జరుగుతోంది.

కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గెలుపు గురించే చర్చ జరుగుతోంది. పైగా ఖమ్మంలో కాంగ్రెస్ పటిష్ఠంగా వుంది. కమ్యూనిస్టుల మద్దతు కూడా వుంది. ఖమ్మం జిల్లా నుంచి ఒక్క బిఆర్ఎస్ అభ్యర్థిని అసెంబ్లీ గెటు తాకనివ్వను అని శపథం చేసి మరీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్‌కు ఎదురులేదని, తనకు తిరుగులేదని నిరూపించాడు. ఇప్పుడు జిల్లా మంత్రిగా వున్నారు. ఖమ్మం పార్లమెంటు గెలుపును తన భుజ స్కందాల మీద వెసుకున్నాడు. శాసనసభ ఎన్నికలలో ఎలాగైతే అన్నీ తానై చూసుకున్నాడో..ఇప్పుడు కూడా అదే బాధ్యతను తీసుకున్నాడు. కాంగ్రెస్‌ను గెలిపించి తీరుతానంటున్నాడు. అందుకే ఖమ్మంలో ఎగిరేది మూడు రంగుల జెండానే అన్నది అందరికీ అర్థమైంది. ప్రజల నాడి కూడా అలాగే వుంది. పైగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వం మీద ప్రజలకు అచెంచలమైన నమ్మకం, విశ్వాసం వుంది. అందుకే ఖమ్మంలో కాంగ్రెస్‌కు ఎదురులేకుండా తయారైంది! తిరుగులేని శక్తిగా పొంగులేటి నాయకత్వంలో పటిష్ఠంగా వుంది. జిల్లా వ్యాప్తంగా పొంగులేటి మాటంటే ప్రజలకు వేదంగా మారిపోయింది. అదే ఉమ్మడి జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తుండడం గమనార్హం. సీనియర్ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు వున్నారు. జిల్లా రాజకీయాల మీద ఆయనకు కూడా తిరుగులేని పట్టుంది. ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కూడా అదే జిల్లా కావడం, జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే వుండడం కాంగ్రెస్ గెలుపు నల్లేరు మీద నడకే అవుతుంది.

### ఇన్ని సానుకూల అంశాల మధ్య బిఆర్ఎస్‌కు చోటు దొరకడం అంటే అంత సులభం కాదు.

అసలు బిఆర్ఎస్ జెండా పట్టుకునే వాళ్లే ఖమ్మంలో లేరు. నాయకులే ప్రచారం చేయడానికి ముందుకు రావడం లేదు. అభ్యర్థి నామా నాగేశ్వరరావు ప్రచారం చేసుకోవడానికే పెద్దగా ఆసక్తి చూపడం లేదు. కేసిఆర్ బలవంతం మీద, అభ్యర్థులు దొరక్క నామాను బరిలో నిపిరారు. సిట్టింగ్ ఎంపిగా వుండి పోటీ చేయకపోతే పరువు పోతుందని కేసిఆర్ ఒప్పించి నామాను బరిలో నిలిపారు. అప్పటికే బిఆర్ఎస్ సిట్టింగ్ ఎంపిలు కొందరు కారు దిగి వెళ్లిపోయారు. వరంగల్ లో కావ్యకు బిఆర్ఎస్ టికెట్ ప్రకటించిన తర్వాత ఆమె కారు దిగారు. హస్తం గూటికి చేరారు. వరంగల్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఏ లెక్కన చూసినా బిఆర్ఎస్ ఎప్పుడో డీలా పడిపోయింది. అందువల్ల ఖమ్మంలో బిఆర్ఎస్ ఆశలు ఆవిరే! అన్నది అందరూ చర్చించుకుంటున్నారు. ఖచ్చితంగా ఈ పార్లమెంటు ఎన్నికలలో కూడా అసెంబ్లీ ఫలితాలే పునరావృతం కానున్నాయి. పార్లమెంటు ఎన్నికలలో కూడా తొలి బోణీ ఖమ్మం నుంచే వుంటుందని అందరూ అనుకుంటున్నారు.

### ఇదిలా వుంటే ఖమ్మంలో ఇప్పట్లో కారు కదలడం కష్టమే.

మొత్తంగా కారుకు ఈ ఐదేళ్లూ కష్టకాలమే! ముఖ్యంగా ఖమ్మంలో బిఆర్ఎస్ కోలుకోడం అంటూ జరిగే సూచనలు భవిష్యత్తులోనూ కనిపించేలా లేదు. అంతే కాకుండా బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ నామాను నమ్మినందుకు కారు నామాలే! మిగిలే అవకాశం వుందని సెటైర్లు వేస్తున్నారు. నామా వల్ల బిఆర్ఎస్ పరువు గోదారి పాలే! అని బిఆర్ఎస్ మీద సానుభూతి చూపిస్తున్నారు. ఇక ఖమ్మంలో కారుకు చోటులేనట్లే! కారు కాంగ్రెస్ జోరు తట్టుకోవడం కష్టమే! అసలే బిఆర్ఎస్ ఓడిపోయి వుంది. ఓడిపోయిన తర్వాత ఒక్కొక్కరూ కారు దిగుతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే బిఆర్ఎస్ పుట్టెడు కష్టాలలో వుంది. అలాంటి సందర్భంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందు నిలబడడం అంటేనే ఫలితాలు ఎలా వుంటాయన్నది ఎన్నికల దాకా ఆగాల్సిన పని లేదు. ఎన్నికల నాటికి నామాకు మిగిలేవి నామాలే! అంటున్నారు. ఇప్పటి వరకు ఖమ్మంలో మంత్రి పొంగులేటిదే హవా! మామూలుగా నడవడం లేదు. ఆయన ఒక్క పిలుపిస్తే జిల్లా మొత్తం కదిలేలా వుంది. అంతగా ఆయన నాయకత్వం పెరిగిపోయింది. ఇలాంటి సందర్భంలో కేసిఆర్ రోడ్ షో కష్టం వృధాయే! అనే మాటలే వినిపిస్తున్నాయి.

### ఎన్నికల పరుగు పందెంలో బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ఎప్పుడో వెనుకబడి పోయాడు.

ఆయనకు గెలవాలన్న కసి లేదు. గెలుస్తానన్న నమ్మకం లేదు. గెలిపించే యంత్రాంగం లేదు. ఆయన వెంట నడిచే నాయకులు లేరు. ముందుకు నడిపించేంత పెద్దలు లేదు. అందుకు అవరమయ్యే ఖర్చు చేసేందుకు నామా సిద్ధంగా లేడు. ఖర్చు పెట్టాలన్న ఆలోచన ఎలాగు లేదు. ఓడిపోయే సీటుకు ఖర్చు పెట్టినా ఒకటే, పెట్టకపోయినా ఒకటే అంటున్నారు. గెలవని రాజకీయం కోసం ఆరాటం అవసరమా? అనుకుంటున్నారా! అన్న మాటలే జిల్లా వ్యాప్తంగా సర్వత్రా వినిపిస్తున్నాయి. కేసిఆర్ రోడ్ షో ఊపు తెచ్చినా నామా నిస్తేజంలోనే వున్నారని, ఇప్పుడున్న పరిస్థితులలో జనం రావడం వేరు...ఓట్లు వేయడం వేరు. వచ్చిన జనం ఓటు బ్యాంకు అనుకుంటే కష్టమనే సత్యం నామా నాగేశ్వరరావుకు తెలియంది కాదు. శని వారం నామా నాగేశ్వరరావు టిడిపి కార్యాలయానికి వెళ్తే పెద్ద ఎత్తున నిరసన సెగ కూడా తగిలింది. ప్రజలు ఆదరించకపోయినా ఫరవా లేదు. కానీ అడుగడుగునా ఎదురు తిరిగి ప్రశ్నిస్తే, నిరసన గళం వినిపిస్తే వున్న పరువు కాస్త పోతుందని నామా నాగేశ్వరరావు గ్రహించారు. అసలు ఈ పార్లమెంటు ఎన్నికల మూలంగా బిఆర్ఎస్ వల్ల నామా సుడిగుండాలా లేక, నామా వల్ల బిఆర్ఎస్‌కు గండమా? అన్నది కూడా తేలిపోతుంది. ఎందుకంటే నామాకు చెప్పుకోదగ్గ ఓట్లు వస్తాయా? అన్నది కూడా ఆందోళన కలిగిస్తున్న అంశమే కావడం గమనార్హం. ఏది ఏమైనప్పటికీ ఖమ్మం లో పార్లమెంటు సీటు కాంగ్రెస్ గెలుచుకొని గులాబీ జెండాకు జిల్లాలో చోటు లేకుండా చేస్తుందని చెప్పడంలో సందేహం లేదు. రామసహాయం రఘురాం రెడ్డి విజయం నభూతో నభవిష్యతి అనేలా వుంటుందని అంచనా వేస్తున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999